క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసరావు



అచ్చంపేట: వైఎస్సార్ సీపీ యువజన విభాగం పల్నాడు జిల్లా కార్యదర్శిగా మండలంలోని కోనూరు గ్రామానికి చెందిన పాగెళ్ల శ్రీనివాసరావు శుక్రవారం నియమితులయ్యారు. పలువురు పార్టీ నాయకులు శ్రీనివాసరావును అభినందించారు. అభినందించిన వారిలో పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీటీసీ వై.నటరాజు, నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, పి.జనార్ధనరావు, జి.శ్యాంసన్ ఉన్నారు.

గుండ్లపల్లి సర్పంచిగా జూపల్లి మోషే



నకరికల్లు: మండలంలోని గుండ్లపల్లి గ్రామ సర్పంచిగా జూపల్లి మోషే శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సర్పంచిగా పనిచేస్తున్న కొత్తపల్లి ప్రసాద్ సెలవుపై వెళ్లడంతో ఉపసర్పంచిగా ఉన్న మోషే, సర్పంచ్‌గా ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా అఖిల్



సత్తెనపల్లి: ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సత్తెనపల్లి డివిజన్ సభ్యునిగా పట్టణానికి చెందిన వేల్పుల అఖిల్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు నివారణ, పేదలకు అందాల్సిన చట్టాలను, పోలీసు ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా అందించేందుకు కృషి చేస్తానన్నారు.

గోళ్లపాడులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



గోళ్లపాడు(ముప్పాళ్ల): మండలంలోని గోళ్లపాడు, కుందురువారిపాలెం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ఆయా శాఖల అధికారులు పాల్గొని అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచి గోపు అప్పమ్మ, ఎంపీడీఓ పి.పుట్టారెడ్డి, ఈఓపీఆర్డీ రూపవతి, పీహెచ్‌సీ వైద్యులు జయకృష్ణ, సీహెచ్‌ఓ ఆంజనేయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి భార్గవ్‌శ్యామ్ పాల్గొన్నారు.

నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: ప్రభుత్వ నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లులు, కమ్యూనిటీ భవనాలు నిర్మాణాలను త్వరగా చేపట్టాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గుంటూరుని తన కార్యాలయంలో ఆయన పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు.

సచివాలయానికి ఇన్వర్టర్ బహూకరణ

నకరికల్లు: మండలంలోని చల్లగుండ్ల గ్రామ సచివాలయానికి దాత పల్లా నరేష్ ఇన్వర్టర్‌ను శుక్రవారం బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మేడికొండ మస్తాన్‌రెడ్డి, సచివాలయం కార్యదర్శి కొమ్మువరపు అప్పారావు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీపై ప్రజావేదిక

క్రోసూరు: స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీపై ప్రజావేదిక శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.మహేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు నిర్వహించిన పనులపై నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి డ్వామా పీడీ గంగవరపు జోసఫ్, ఏపీడీ పొత్తూరు వెంకటనారాయణ పాల్గొంటారని తెలిపారు.

పంచాయతీ వర్కర్ల నిరసన

క్రోసూరు: మండల కేంద్రమైన క్రోసూరులోని గాంధీ బొమ్మల సెంటర్లో ఏపీ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడుతూ పంచాయతీ వర్కర్లు జీతాలు చెల్లించాలని కోరారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడా ప్రాంగణాలు సిద్ధం

జేసీ శ్యాంప్రసాద్



ఆడుదాం ఆంధ్ర నిర్వహణపై సూచనలు చేస్తున్న జేసీ శ్యాంప్రసాద్

నకరికల్లు: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో ఎక్కువ మంది పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చల్లగుండ్ల ఉన్నత పాఠశాలలోని క్రీడా ప్రాంగణాలను శుక్రవారం పరిశీలించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పలు సూచనలు చేశారు. క్రీడా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ క్రీడాస్థలాల అభివృద్ధి, అంపైర్లు, రిఫరీల నియామకం, పోటీల నిర్వహణపై పలు సూచనలు చేశారు. చల్లగుండ్లలోని క్రీడాప్రాంగణంలో ఖోఖో, వాలీబాల్, క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులతో కలసి స్వయంగా క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడాకారులకు నైపుణ్యాలు నేర్పించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి వైఎస్సార్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బి.బాలూనాయక్, ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ కె.నగేష్, ఏపీఓ రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ చింతా పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు నగేష్, రంగాదేవి పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకే..

సత్తెనపల్లి: క్రీడాకారుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం .. ఆంధ్రా క్రీడా పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టారని ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జై బూన్‌బీ అన్నారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆడుదాం .. ఆంధ్రా సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఎంపీపీ జైబూన్‌బీ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా వికాసాన్ని కలిగించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని చెప్పారు. ఈ క్రీడలను గ్రామీణ స్థాయిలో నిర్వహించేందుకు ప్రజల భాగస్వామ్యం కూడా కల్పించేందుకు రిజిస్ట్రేషన్లు కూడా చేపట్టడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ స్థాయిలో ఆడే క్రీడాకారులు స్థానికులై ఉండాలని కోరారు.

మండల ప్రత్యేక అధికారి ఎ.సుధాకర్ మాట్లాడుతూ పురుషులు, మహిళలను వేర్వేరు జట్లుగా విభజించి ఆడుదాం .. ఆంధ్రా క్రీడా పోటీలను అన్ని సచివాలయాల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుండగా క్రీడా మైదానాలతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. క్రీడా సామగ్రి ఇప్పటికే సచివాలయాలకు చేరిందని, ప్రజలు ఆయా సచివాలయ పరిధిలో పోటీల్లో పాల్గొనాల్సి ఉందన్నారు. బహుమతులను రెండు తరగతులుగా విభజించి అందజేయనున్నారని చెప్పారు. గ్రామీణ ప్రజలు క్రీడాకారులుగా రాణించేందుకు ఈ ఆడుదాం .. ఆంధ్రా క్రీడా పోటీలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. మండల చీఫ్ కోచ్ ఏ శ్రీరామి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాలీబాల్ జట్టులో 12 మంది, కబడ్డీ జట్టులో 12 మంది, ఖో-ఖో జట్టులో 15 మంది, క్రికెట్ జట్టులో 16 మంది, బ్యాడ్మింటన్ జట్టుకు ఇద్దరు చొప్పున క్రీడాకారులు ఉండేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని వివరించారు. ఈనెల 26 నుంచి జనవరి 9వ తేదీ వరకు గ్రామ/ వార్డు స్థాయిలో, జనవరి 10 నుంచి 23 వరకు మండల స్థాయిలో, జనవరి 24 నుంచి 30 వరకు నియోజకవర్గస్థాయిలో, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. కనిష్ట వయస్సు 15 ఏళ్లు అని ఆ తర్వాత గరిష్ట వయోపరిమితి లేకుండా ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విజేతలకు నగదు, ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించడం జరుగుతుందని చెప్పారు. సమర్థంగా ఈ క్రీడా పోటీలను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. తొలుత ఆడుదాం ఆంధ్రాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి-1 ఏ శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ నోడల్ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్తెనపల్లి ఎంపీపీ జైబూన్‌బీ

పెదకూరపాడులో..

పెదకూరపాడు: ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయడం అందరి బాధ్యత అని మండల ప్రత్యేకాధికారి ధనలక్ష్మి అన్నారు. పెదకూరపాడులో జెడ్పీ పాఠశాల ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా పోటీలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలిగిన యువతి, యువకులను గుర్తించి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. క్రీడా ప్రాంగణాన్ని ధనలక్ష్మి, ఎంపీడీఓ నరసింహారావు పరిశీలించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఏ సత్యనారాయణ, హెచ్‌ఎం రమణ, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.



అమరావతిలో అవగాహన ర్యాలీ

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని తొలుత ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ మేకల హనుమంతరావు ప్రారంభించారు. ర్యాలీ మండల పరిషత్ కార్యాలయం నుంచి క్రోసూరు రోడ్డుగుండా గాంధీబొమ్మ సెంటర్‌కు చేరింది. ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అమరావతి మండల స్పెషల్ ఆఫీసర్ సూర్య ప్రకాష్ రెడ్డి, ఈఓపీఆర్‌డీ జి.శ్రీనివాస్, అమరావతి గ్రామ సర్పంచి పాలపర్తి రాజేశ్వరి, ఎంఈఓ శివబాబు పాల్గొన్నారు.



ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీపీ హనుమంతరావు

లయన్స్ క్లబ్ గ్లోబల్ ఎక్స్‌టెన్షన్ టీం కోఆర్డినేటర్‌గా వెంకయ్య



సత్తెనపల్లి: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ -316 హెచ్ గ్లోబల్ ఎక్స్‌టెన్షన్ టీం కోఆర్డినేటర్ గా పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన ఉపాధ్యాయుడు ముట్లూరి వెంకయ్య నియమితులయ్యారు. ఈ మేరకు 316 హెచ్ జిల్లా గవర్నర్ మేళం కృపానందం నుంచి శుక్రవారం ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్యను లయన్స్ క్లబ్ సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ప్లాస్టిక్‌పై అవగాహన ర్యాలీ

పెదకూరపాడు: భావితరాల భవిష్యత్ కోసం ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని లైన్స్ క్లబ్ ప్రతినిధి దీవి లలితబాబు అన్నారు. పెదకూరపాడులోని స్థానిక జనచైతన్యసమితి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాకతీయ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్ బాబు, జనచైతన్యసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి విజయ బెన్నిబాబు, కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో హ్యారీస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

సత్తెనపల్లి: జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని 'ఈ కామర్స్ డిజిటల్ వర్తక శకం'లో వినియోగదారుల రక్షణ అనే అంశంపై ప్రభుత్వం నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో పట్టణంలోని ఎంపీయూపీ హ్యారీస్ పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థిని సత్తెనపల్లి సౌమ్య, 8వ తరగతి విద్యార్థిని షేక్ మహిబుల్లా జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, జిల్లా అధికారులచే బహుమతులను అందుకున్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి-1 ఏ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి-2 ఏ రాఘవేంద్రరావు, ప్రధానోపాధ్యాయుడు మాతంగి సాంబశివరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం అభినందించారు.

పేదల అభ్యున్నతే సీఎం వైఎస్ జగన్ ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న యర్రం వెంకటేశ్వరరెడ్డి

సత్తెనపల్లి: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే యర్రం మాట్లాడుతూ కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వ అందిస్తుందన్నారు. మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఉందన్నారు.

గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబులు మాట్లాడారు. ముందుగా కేక్ కట్ చేశారు. మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న 140 మందిని ప్రత్యేకంగా అభినందించారు. వెయ్యి మందికి అన్నసంతర్పణ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, ధూళిపాళ్ల దిఆంధ్ర బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ నల్లబోతు శివన్నారాయణ, మాజీ చైర్మన్ తోట లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచి కుంభా లక్ష్మి, ఎంపీటీసీ వీరమ్మ, మాజీ సొసైటీ డైరెక్టర్ నాగేశ్వరరావు, నాయకులు ఎం.రమేష్, ఎస్.వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్, కె.సాగర్, పి.కిరణ్‌కుమార్, కబీర్ దాస్, వి.కొండలు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



మాచాయపాలెం విద్యార్థులతో ఎంఈఓ..

సత్తెనపల్లి: మనిషి జీవితం నిత్యం గణితంతో ముడిపడి ఉందని సుగాలీ కాలనీ జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం కె.లతా ప్రియదర్శిని అన్నారు. జాతీయ గణిత దినోత్సవ సంబరాలను పట్టణంలోని సుగాలీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం లతాప్రియదర్శిని మాట్లాడుతూ గణితాన్ని అవగాహన కలిగించుకొనుట ద్వారా క్రమశిక్షణాయుతమైన జీవితంతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. పాఠశాలలో ప్రతి సంవత్సరం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న గణిత ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి.రమణ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు 'నేను మెచ్చిన గణిత శాస్త్రవేత్త' అనే అంశంపై వ్యాసరచన, 'నిత్యజీవితంలో గణితం ప్రాముఖ్యత' అనే అంశంపై వక్తృత్వం, పది టీములతో క్విజ్, 25 టీములతో గణిత రంగోలి కార్యక్రమం నిర్వహించి గెలుపొందిన విజేతలకు, పోటీలలో పాల్గొన్నవారికి రూ.5 వేలు విలువగల బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సుగాలి పాఠశాల గణిత ఉపాధ్యాయులు పెద్దింటి వెంకటకోటేశ్వరరావు, కొండవీటి వీరవెంకట కిషోర్, మల్లెల వెంకయ్య, పెద్దింటి చిన్న నాగేశ్వరరావు, గొల్లపల్లి శ్రీనివాసరావులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. తొలుత గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అబ్దుల్ రజాక్, ఐ ఎస్ నాగిరెడ్డి, సిహెచ్.వెంకటనారాయణ, వడ్డినేని శ్రీనివాసరావు, పద్మావతి, వీరరాజు, జి.వాసుదేవ రామనాథ్, నారాయణం.వెంకటరాంబాబు, షేక్. హుస్సేన్, డి.చంద్రలీల, వి.నాగరాజా రావు, మేడ వెంకటేశ్వర్లు, షేక్ షకీనా, జగన్ మోహన్‌సింగ్, కె. నరేష్, జి. కోటేశ్వర రావు,వెంకట్రావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, సాల్మన్‌రాజు, ఝాన్సీ రాణి, శాంతి మృదుల, రియాజ్, సుధారాణి, మువ్వా నర సింహారావు, చట్టు శివయ్య,భారతి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

బెల్లంకొండ: విద్యార్థులు అన్నీ రంగాలలో ప్రతిభ కనబరచాలని ఎంఈఓలు బి.రాజకుమారి, బాల సుందరరావు తెలిపారు. మాచాయపాలెంలో శుక్రవారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీ నందా సంకల్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండల స్థాయిలో 6,7,8,9 తరగతులకు చెందిన విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులు ఎస్.శ్రీలత, జి.జయశ్రీ, కె.హస్విత, పి.రాజ్‌కుమార్, కె.డేవిడ్‌రాజ్, ఎం.సందీప్‌లకు ప్రశంసా పత్రాలతో పాటుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపకులు కేశవ చిరంజీవినాయక్, స్వాతి, ఉపాధ్యాయులు రాజు, పద్మావతి, కిషోర్, వెంకట్రావు, హెచ్‌ఎం రహీమున్నీసా పాల్గొన్నారు.

దమ్మాలపాడు హైస్కూల్‌లో..

దమ్మాలపాడు(ముప్పాళ్ల): మండలంలోని దమ్మాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భారతదేశ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించే గణిత దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. గణిత ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం గణితంలో పోటీలు, క్విజ్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ప్రదర్శనలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.మిరియమ్మ, ఉపాధ్యాయులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

సంయుక్త కార్యదర్శిగా నందిని ఎంపికపై హర్షం



ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నందిని

అమరావతి: వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బంధంరావూరి నందిని నియామకంపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నందినిని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నంబూరు వసంతకుమారి అభినందించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ బీసీలు వైఎస్సార్ సీపీ వెన్నుముకగా నిలిచారని చెప్పారు. నూతన మహిళావిభాగం సంయుక్త కార్యదర్శి బంధంరావూరి నందిని మాట్లాడుతూ తనను వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళావిభాగం సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేసిన ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, శాసనసభ్యుడు నంబూరు శంకర రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నంబూరు బాబూరావు, ఈదా సాంబిరెడ్డి, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, నాయుడు రాంబాబు, చిల్కా సాంబయ్య, ఎం.వీరరాఘవయ్య పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు

క్రోసూరు: మండలకేంద్రంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత పాల్గొని సందేశం ఇచ్చారు. పాఠశాలలోని రోమన్ కాథలిక్ చర్చి ఫాదర్ కిషోర్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేసి అలరించారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి పురస్కరించుకొని శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాష్ట్రానికి జగనన్న మళ్లీ సీఎం కావాలి



పెదకూరపాడులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



లింగంగుంట్లలో సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే..

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గంలోని 108 గ్రామాల్లో ఒకే సారి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఆయన సతీమణి నంబూరు వసంతకుమారి, ఆయన కుమారుడు కల్యాణ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో వేలాది మందికి అన్నదానం చేశారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజునే సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్ష మేరకు మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి గెలవబోతున్నారని చెప్పారు. ప్రజలకు మంచిచేసే నాయకుడిని ప్రజలు మరువరన్నారు. మారు మూల గ్రామాల్లో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. నిండు నూరేళ్లు జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యంతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు.

రక్తహీనత నివారణకు పకడ్బందీగా చర్యలు

జిల్లా గణాంక అధికారి నీలకంఠేశ్వర రావు



దొడ్లేరులో కిశోర బాలికలతో మాట్లాడుతున్న జిల్లా గణాంక అధికారి నీలకంఠేశ్వరరావు

దొడ్లేరు(క్రోసూరు): కిశోర బాలికల్లో, గర్భిణుల్లో రక్తహీనత నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం జిల్లా టాస్క్ ఫోర్స్ స్టాటికల్ ఆఫీసర్ నీలకంఠేశ్వరరావు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.రవి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని దొడ్లేరు గ్రామాన్ని ఆయన టాస్క్ ఫోర్స్ టీమ్‌తో కలసి సందర్శించారు. గతంలో రక్తహీనతగా గుర్తించిన బాలికలు, గర్భిణులు ఆరోగ్యం ఏ మేరకు మెరుగు పడింది, ప్రస్తుతం వారి హిమోగ్లోబిన్ శాతం ఏ మేరకు అభివృద్ధి చెందింది, ఇతరత్రా ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా తదితర అంశాలపై వైద్య సిబ్బందిని స్కూల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సమస్యలు తెలియజేసిన కొంతమందికి వైద్య సిబ్బందిచే రక్త పరీక్షలు చేయించి తగు సూచనలు సలహాలు అందజేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును వారు సమీక్షించారు. రికార్డులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తనిఖీ చేశారు. ఆరోగ్య కార్యకర్తలకు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు అనేక సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో డిస్టిక్ పబ్లిక్ హెల్త్ నర్స్ సురేఖ, నేషనల్ హెల్త్ మిషన్ డీపీఓ బాషా, వైద్యాధికారి సిరి చందన, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, డీఎంహెచ్ఓ కార్యాలయం ఆరోగ్య విస్తరణ అధికారి పి.శ్రీనివాసరావు, భూలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త అనుపమ పాల్గొన్నారు.

కనుల పండువగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సత్తెనపల్లి: పట్టణంలోని ప్రగతి సీబీఎస్ఈ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రగతి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ మక్కెన అచ్చయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాణితో ప్రేమ, దయా, కరుణ కలిగి ఉండాలన్నారు. చదువు ఒక్కటే జీవితాన్ని ఇస్తుందని, శత్రువుల పట్ల కూడా ప్రేమ కలిగి ఉండాలని, తల్లిదండ్రులను పూజించాలన్నారు. విద్యా సంస్థల కరస్పాండెంట్ మక్కెన పద్మజ మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు, స్వప్న, కవిత, జయశ్రీ, శృతి, అనురాధ, బ్యూల, చందన, జాలి రచల్, విక్టోరియా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను కనుల పండుగ నిర్వహించారు. కొందరు విద్యార్థులు శాంతా క్లాజ్, దేవదూతల వేషధారణలతో ఆకర్షించారు. శాంతా క్లాజ్ విద్యార్థులకు బహుమతులను, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఆదం షఫీ, సలీం, శ్రీకాంత్, శ్రీలత పాల్గొన్నారు.